# నాట్యాన్ని తపస్సులా భావించాలి

## నాట్యాచార్య బాలాదేవి చంద్రశేఖర్



ప్రసంగిస్తున్న బాలాదేవి చంద్రశేఖర్, సృజనాత్మక సమితి సీఈవో విజయభాస్కర్

**విజయవాడ కల్చరల్ :** నాట్యాన్ని తపస్సులా భావించాలని ప్రఖ్యాత నాట్య కళాకారిణి బాలాదేవి చంద్రశేఖర్ నృత్య అధ్యాపకులు, వర్ధమాన నృత్య కళాకారులకు సూచించారు. ఆంధ్రప్రదేశ్ సృజనాత్మక సమితి ప్రవాసాంధ్ర భరతనాట్య కళాకారిణి బాలాదేవి చంద్రశేఖర్ నిర్వహణలో సంగీత కళాశాలలో ఒక్కరోజు అవగాహన, వర్క్‌షాప్ నిర్వహించారు. బాలాదేవి మాట్లాడుతూ భారతీయ నృత్య సంప్రదాయ రీతులు విశిష్టమైనవని తెలిపారు. భారతీయ నృత్య సంప్రదాయాలకు మాత్రమే ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉందన్నారు. సృజనాత్మక సమితి సీఈవో డాక్టర్ విజయభాస్కర్ మాట్లాడుతూ బాలాదేవి భరతనాట్యంలో విశేష కృషి చేశారని తెలిపారు. సదస్సులో భాగవతుల వెంకట్రామశర్మ, భాగవతుల సౌమ్య, పద్మశ్రీ, హేమంత్, త్రినాధాచారి, ఘంటసాల పవన్ కుమార్, సీహెచ్ అజయ్‌కుమార్, సంగీత కళాశాల అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.